
# మనం

## మెదక్ | సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం | 3 | ఏప్రిల్ | 2026 | పేజీలు 8 | www.manamepaper.com



### ప్రభుత్వ సంక్షేమ పథకాలను

# సద్వినియోగం చేసుకోవాలి

### అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి, ఏప్రిల్ 2 మనం న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భా గంగా గురువారం ఆందోల్ మండలం అల్మాయిపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. గ్రామసభ

**హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సదాశివపేటలోని హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం సదాశివపేట పట్టణంలో నిర్వహించే హనుమాన్ జయంతి శోభాయాత్ర మార్గాలలో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.**

సంగారెడ్డి ఏప్రిల్ 02 మనం న్యూస్ ప్రతినిధి.: ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర నిర్వహించేలా

- మిగతా 2లో..

### హనుమాన్ జయంతి శోభాయాత్రకు

# పటిష్ట బందోబస్తు

**సదాశివపేట హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్న జిల్లా ఎస్పీ**

**హనుమాన్ శోభాయాత్ర మార్గాలలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**






### మహిళల భాగస్వామ్యంతోనే

# గ్రామాభివృద్ధి సాధ్యం

**పంచాయతీ రాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్**

**ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో గ్రామాల్లో సంక్షేమం విస్తరణ**

**కలెక్టర్ పి. ప్రావీణ్య**

**ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరాలి**

సంగారెడ్డి ,ఏప్రిల్ 02, మనం న్యూస్ ప్రతినిధి : కొండాపూర్ మండలం తోగార్పల్లి గ్రామంలో గురువారం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యాచరణలో భాగం గా గ్రామ సభను విజ యవంతం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్

- మిగతా 2లో..

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

### పాల్గొన్న ఎమ్మెల్యే కేఎంఆర్, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్



జహీరాబాద్ ఏప్రిల్ 2 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వీరహనుమాన్ జయంతి సందర్భంగా గురువారం నాడు సాయంత్రం నుంచి రాత్రి వరకు జరిగిన పలు హనుమాన్ ఊరేగింపు మహోత్సవాల్లో స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్

- మిగతా 7లో..

# మహిళల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

మొదటి పేజీ తరువాయి

దివ్య దేవరాజన్, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొన్నారు. గ్రామ సభను రాష్ట్ర గీతంతో ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగాన్ని గ్రామ ప్రజలకు వినిపించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామంలో అమలవుతున్న పలు కీలక పథకాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా పంచాయతి రాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ జిల్లాలో అధిక శాతం అధికారులుగా మహిళలే ఉన్నారని, మహిళలు పనిచేస్తే సాధించలేనిది ఏదీ లేదని తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా సీసీ రోడ్లు, శానిటేషన్ పనులు, గ్రామపంచాయతీ భవనాలు, సంఘ భవనాలు నిర్మించుకోవచ్చని వివరించారు. ఉపాధి కార్డుదారులకు 100 రోజుల పని కల్పించాలని, వేసవిలో కూలీలకు తాగునీరు, నీడ, ఫస్ట్ ఎయిడ్ సదు-పాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త వేరు చేసి అందించాలని సూచించారు. గ్రామ సభలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా కృషి చేయాలని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి, స్వయం సహాయ సంఘాలకు రుణాలు, డిజిటల్ హెల్త్ కార్డులు, జీవ-నోపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలను బస్సు, పెట్రోల్ బంక్ యజమానులుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మహిళలు అనుకుంటే ఏదైనా సాధించవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమ ని తెలిపారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఇప్పటికే గ్రామాల్లో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించామని, రాబోయే 90 రోజుల్లో శాఖల వారీగా పది ముఖ్య అంశాలపై కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.



గ్రామాలలో అమలవుతున్న పథకాల లబ్ధిదారుల వివరాలను వెల్లడిస్తూ, గ్రామ సభలలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో ప్రజలు తమ అర్జీలు, అభ్యంతరాలు, సూచనలు సమర్పించాలని సూచించారు. జిల్లాలో రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి రూ. 12,000 చొప్పున రైతులకు ఆర్థిక సహాయం అందిస్తూ 2025-26 యాసంగి సీజన్‌కు రూ. 167 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జిల్లాలో 12649 మంది లబ్దిదారులకు ఎంపిక చేసిన 443 ఇండ్లు పూర్తి స్థాయి-ంలో నిర్మాణం వివిధ దశల నిర్మాణం లోఉన్న ఇండ్లకు రూ. 163 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. ప్రతి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో పాటు నిరాశ్రయులకు స్థలాలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో డిసెంబర్ 2023 నుండి ఇప్పటివరకు దాదాపు 4.98 కోట్ల మంది మహిళలు ప్రయాణించి రూ. 224.68 కోట్ల మేర ఆదా చేసుకున్నట్లు తెలిపారు. రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకం కింద జిల్లాలో 1,76,570 మందికి రూ. 22 కోట్ల సబ్సిడీ అందించగా, గృహజ్యోతి పథకం కింద 2,17,527 లబ్ధిదారులకు రూ. 165.39 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 500 బోనస్ చెల్లిస్తూ, 2,14,785 టన్నుల కొనుగోలు చేసి రూ. 10.73 కోట్ల బోనస్ రైతులకు అందించినట్లు తెలిపారు .చేయూత పథకం, సామాజిక భద్రత పెన్షన్లు, కింద 1,52,571 మందికి రూ. 36.02 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. జిల్లా లో 2025-26 ఆర్థిక సంవత్సరం నకుగాను మహిళా శక్తి పథకం కింద 13,525 స్వయం సహాయ సంఘాలకు రూ. 801.33 కోట్ల రుణాలు, 15,074 గ్రూపులకు వడ్డీ లేని ఋణాలు రూ. 49.70 కోట్ల రూపాయలు అందించడం జరిగింది .ఇందిరమ్మ చీరల పథకం కింద 1,98,560 చీరలు పంపిణీ చేయగా, ఆహార భద్రత కింద 51,490 కొత్త రేషన్ కార్డులు జారీ చేసి, 1,56,720 మందికి లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. ప్రతి నెల 9017 మెట్రిక్ టన్నుల సబ్సిడీ బియ్యం పంపిణీ జరుగుతోందని తెలిపారు .

ప్రభుతం కొత్తగా అల్పాహారం పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం,దివ్యాంగ విద్యార్థులకు మోటర్ వాహనాల పంపిణీ, మధ్యాహ్నం భోజనం పథకం ఇంటర్నెట్ వరకు విస్తరణ, పంటల సహజ సేంద్రియ వ్యవసాయం పంటల వైవిధ్య కరణ వంటి పథకాలను చేపట్టనున్నట్లు తెలిపారు . ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా అధికారులు కృషి చేయాలని, గ్రామ సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భముగా సభకు హాజరైన లబ్ధిదారులు రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతులు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు తమ అభిప్రాయాలను తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం తోగరుపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న మహిళా భవనం పనులను పరిశీలించారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను కమిషనర్ దివ్య దేవరాజన్ సమీక్షించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, పీడీ డీఆర్‌డీఓ జ్యోతి, గ్రామ సర్పంచ్ దివ్య వాణి ప్రశాంత్ గౌడ్, ఉపసర్పంచ్ , ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ గీతంతో ప్రారంభమైంది. అనంతరం రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల లబ్ధిదారుల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి గ్రామంలో మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని 28 స్వయం సహాయక సంఘాలకు రూ. 3.50 కోట్ల రుణాలు అందించగా, రూ. 2.50 లక్షల వడ్డీ సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, రైతు భీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ఎన్నో అమలు చేస్తున్నట్లు చెప్పారు. అల్మాయిపేట గ్రామంలోని సర్వే నం. 513లో కొత్త కాలనీ ఏర్పాటు చేస్తే రహదారులు, నీటి ట్యాంక్, విద్యుత్ సౌకర్యాలు, ఇళ్ల నిర్మాణం వంటి అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ, హైవే నుండి అల్మాయిపేట--కొన్యాల వరకు బీటీ రహదారి, అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలకు మంజూరు చేస్తామని తెలిపారు. మంజూరైన 7 ఇందిరమ్మ ఇళ్లలో 4 మాత్రమే నిర్మించబడిన నేపథ్యంలో మిగిలిన లబ్ధిదారులు కూడా వెంటనే నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వ్యక్తిగతంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఇల్లు నిర్మించేందుకు ముందుకు వచ్చే వారికి కొత్తగా ఇళ్ల మంజూరు కూడా చేస్తామని తెలిపారు. అందోల్ ప్రాంతంలో ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని కోరారు. ఆందోల్ నియోజకవర్గంలో త్వరలో ఫార్మసీ కళాశాల స్థాపన జరుగుతుందని, సంగుపేట గుట్ట వద్ద రెండు మూడు పరిశ్రమలు రానున్నట్లు వెల్లడించారు. పేదలకు చెందిన సుమారు 40 ఎకరాల అసైన్డ్ భూమి తప్పుగా రిజిస్ట్రేషన్ అయిన విషయంపై ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేసి, రిజిస్ట్రేషన్ రద్దు చేసి భూములను అసలు లబ్ధిదారులకు తిరిగి ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలు అర్హులందరికీ చేరేలా చూడాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వచ్చే రెండు నెలల్లో 10 శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలలో ప్రజలు చు-రుకుగా పాల్గొనాలని కోరారు. ఇందిరా మహిళా శక్తి పథకం తో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని , ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడంతో పాటు కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కొత్తగా పిల్లలకు పోషకాహారంతో కూడిన రాగి జావాతో బ్రేక్‌ఫాస్ట్ పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకాలను ప్రభుత్వం త్వరలో అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు గృహ నిర్మాణానికి మంత్రి, కలెక్టర్ కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, సర్పంచ్, ఉప సర్పంచ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శోభాయాత్రకు పటిష్ట బందోబస్తు

మొదటి పేజీ తరువాయి

చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన పట్టణాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. శోభాయాత్ర నిర్వాహకులు ప్రజలు ఇబ్బందిపడే విధంగా అధిక శబ్దాలతో డీజేలను వినియోగించకూడదని సూచించారు. ఇతర మతస్తుల మనోభావాలను దెబ్బతినే విధంగా వివాదాస్పద పాటలు, నినాదాలు, ప్రసంగాలు ఉండకూడదని తెలిపారు. ర్యాలీలో పాల్గొనే ప్రతిఒక్కరూ శాంతియుతంగా, సహనంతో ప్రవర్తించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే రూమర్లు, అనవసర పోస్టులను నమ్మరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా రూమర్లు ప్రచారం చేస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్ తదితరులు ఉన్నారు.



## అయ్యప్ప ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్: కుమార్ గౌడ్

గుమ్మడిదల (మనం న్యూస్) ఏప్రిల్ 2 : గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అయ్యప్ప జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం నాడు సాయంత్రం అయ్యప్ప దివ్య మహా పడిపూజ అత్యంత భక్తి శ్రద్ధలతో గుమ్మడిదల అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తి భావాన్ని పెంపొందిస్తాయని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అయ్యప్ప భక్తుల భజన కీర్తనల మధ్య పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు  సా రెడ్డి గారి పద్మా రెడ్డి, ఆకుల మాధవి, కత్తుల రమేష్, సేవా సమితి సభ్యులు, అయ్యప్ప భక్తులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివంపేటలో చలివేంద్రం ప్రారంభం

### ముఖ్యఅతిథిగా హాజరైన మండల అధ్యక్షుడు నత్తి దశరథ్



చౌటకూర్ ఏప్రిల్ 02 (మనం న్యూస్) : చౌటుకూర్ మండలంలోని శివంపేట గ్రామంలో గౌరవ శ్రీ కీర్తిశేషులు నత్తి పాపయ్య గారి జ్ఞాపకార్థం శివంపేట బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్ ప్రారంభించారు. ఈ చలివేంద్రాన్ని శివంపేట గ్రామ ఉపసర్పంచి నత్తి సందీప్ కుమార్ ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణికులకు చల్లని తాగునీరు అందించడం ఎంతో సేవాభావంతో చేసిన కార్యక్రమమని అభినందించారు. ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంధ్య మల్లికార్జున్ గౌడ్, గ్రామ స్పెషల్ ఆఫీసర్, శివంపేట జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు, మండల ఎస్సీ సెల్ చైర్మన్ కోడూరి రామస్వామి, మండల బీసీ సెల్ కార్యదర్శి బడంపేట బాలరాజు గౌడ్, డబ్బి మల్లన్న, వార్డ్ సభ్యులు కుమ్మరి ప్రవీణ్, మంగళ రమేష్, మాల మహేష్, కోడూరు శివప్రసాద్, బండిని శ్రీధర్, ప్రశాంత్ కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# లేబర్ కోడను రద్దు చేయాలి

### యూనియన్ అధ్యక్షుడు సయ్యద్ ఇర్ఫాన్

పుల్కల్ ఏప్రిల్ 02 (మనం న్యూస్) : జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి వద్ద తెలంగాణ మెడికల్ అవుట్ సోర్సింగ్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సయెద్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో లేబర్ కోడ్ల పత్రాలను దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎంఏ. రెహమాన్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికుల సంక్షేమానికి మరణ శాసనాలైనా లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ దిగజాలతో చీకటి ఒప్పందాలు చేసుకుని దోపిడీ శక్తులతో లాభాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ల ను దొడ్డిదారిన తీసుకొచ్చారు ఈ లేబర్ కోడ్ల వలన కార్మిక వర్గం సర్వ హక్కులు కోల్పోయి ఏజెన్సీల,కాంట్రాక్టర్ల,యజమానుల దగ్గర కట్టు బానిసలుగా మార్చేందుకు కోడ్లను తీసుకొచ్చారు భారతదేశానికి స్వతంత్రం రాకముందే పని గంటలు తగ్గించాలని పోరాటం చేసి సాధించుకున్న చట్టాన్ని రద్దు చేసే 12 గంటల పని విధానాన్ని అమలు చేసే ప్రయత్నం చేయడం కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుగా అనిపించడం లేదా, సమ్మె హక్కు రద్దు కార్మికుల పోరాటాలపై ఆంక్షలు ఫ్లోర్ వేజెస్ పేరిట కనీస అవసరాలకు సరిపడా వేతనాలు చెల్లించకుండా చట్టం తేవడం ఏమాత్రం సమంజసం కాదు ఈ చట్టాల ద్వారా పేదవారని ఇంకా పేదవారీగా మార్చే ప్రయత్నం తప్ప అభివృద్ధి కాదు అని హేదేవా చేశారు భారతదేశానికి స్వతంత్రం రాక ముందు తెల్లదొరలు మెడలో వంచి సాధించుకున్న చట్టాలను రద్దు చెయ్యడమంటే ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడం తప్ప ఇంకేమీ కాదు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్టు వర్కర్స్ కు వారి వేతనాలను నేరుగా కార్పొరేషన్ ద్వారా మరి బ్యాంక్ ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను వెంటనే పునరుద్ధరించాలి కార్మికులకు గొడ్డలి పెట్టుగా మారే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి లేనిపక్షంలో కార్మిక వర్గం అంతా ఐక్యతగా ఉద్యమాలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించుతామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఔట్సోర్సింగ్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సయెద్ ఇర్ఫాన్, కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చల్లావాసు, ఉపాధ్యక్షులు భానుచందర్,ఫహీం,సహాయ కార్యదర్శి చంద్రశేఖర్,అడ్వయిసర్ షకీల్ జాన్,లైఖ,పాషా,హాజీ,అంజి నగేష్,సీను, తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న గోవర్ధన్ రెడ్డి

గుమ్మడిదల ( మనం న్యూస్ ) ఏప్రిల్ 2: నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల కేంద్రంలో ఆర్ ఎస్ ఎస్ జిల్లా సహ బౌద్ధిక్ మేకల శ్రీకాంత్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ మరియు బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. శ్రీకాంత్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, జైపాల్ రెడ్డి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## రామ్ నగర్ లో నీటి సమస్యకు పరిష్కారం

### మున్సిపల్ చైర్మన్: కుమార్ గౌడ్

గుమ్మడిదల ( మనం న్యూస్ ) ఏప్రిల్ 2: 11వ వార్డు రామ్ నగర్ లో నీటి సమస్యల పరిష్కారం అయినట్లు మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ తెలిపారు. చాలా కాలంగా బోరు పనిచేయక చాలా ఇబ్బందులు పడినట్లు తక్షణమే బోరు మోటారు బిగించడంతో స్థానికులు ఆనందోత్సాహం వ్యక్తపరుస్తున్నారని ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. పంచలంచలుగా ప్రజా సమస్యలను కౌన్సిలర్లతో కలిసి స్థానికులను కలిసి పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## దాహార్తిని తీర్చేందుకు బోరు వేయించిన మున్సిపల్ చైర్మన్

గుమ్మడిదల ( మనం న్యూస్ ) ఏప్రిల్ 2: గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు లో ఎస్ కె గౌసియా హుస్సేన్ ఆధ్వర్యంలో స్థానికంగా నీటి సమస్య ఎక్కువగా ఉండడంతో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి సమస్యనైనా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజశేఖర స్థానిక నాయకులు వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఈఎన్టి కేర్ సెంటర్ ను ప్రారంభించిన మనం దినపత్రిక ఎడిటర్ రమేష్ కుమార్



గజ్వేల్ ఏప్రిల్ 2 మనం న్యూస్ : బాచుపల్లి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఈ ఎన్ టి కేర్ సెంటర్ ను మనం దినపత్రిక ఎడిటర్ రమేష్ కుమార్ ప్రారంభించడం జరిగింది. గురువారం ఉదయం బాచుపల్లి మల్లంపేట వద్ద నూతనంగా డాక్టర్ రోజా రాణి ఈ ఎన్ టి కేర్ సెంటర్ ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ రోజా రాణి మంచి ప్రతిభగల ఇ ఎన టీ స్పెషలిస్ట్ అన్నారు. పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతోనే మల్లంపేట వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా హాస్పిటల్ ప్రారంభించడం జరిగిందని ఆయన డాక్టర్ రోజా రాణి ని కొనియాడారు. అనంతరం డాక్టర్ రోజా రాణి మాట్లాడుతూ చెవి ముక్కు గొంతు సంబంధించిన అన్ని రకాల వ్యాధులకు మన వద్ద అత్యాధునిక పరికరాల ద్వారా పరీక్షలు నిర్వహించి పేదలకు సహాయ సహకారాలు అందించడమే లక్ష్యమని అన్నారు. 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా ఈఎన్ టీ కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని పేదలకు అతి తక్కువ ధరలోనే చికిత్స లు చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ఈ సందర్భంగా డాక్టర్ రోజా రాణి తెలిపారు.



## పూస్తే మెట్టెలు అందజేసిన సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి

పుల్కల్ ఏప్రిల్ 02 (మనం న్యూస్) : పుల్కల్ మండల కేంద్రనికి చెందిన పొట్టి పల్లి మంజుల శ్రీనివాస్ దంపతుల కుమార్తె అయిన మాధవి. అందోల్ మండలం కంసాన్పల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ తో అందోల్ మండలం కంసాన్పల్లి గ్రామంలో వివాహం జరిగింది ఇట్టి వివాహానికి పుల్కల్ గ్రామ సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి. ప్రత్యేకంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పుస్తెమెట్టెలను వధువు తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లావణ్య- కృష్ణారెడ్డి గ్రామంలో నీ ఆడబిడ్డల వివాహాలకు తమ వంతు సహాయం కింద పుస్తెమెట్టలను అందజేస్తామన్నారు. అంతేకాకుండా ఇచ్చిన హామీలను ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తామన్నారు. అందులో భాగంగానే ఇట్టి వివాహానికి హాజరై నవవధువులను ఆశీర్వదించి పుస్తెమెట్టలను అందజేశామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్. ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్. వార్డు మెంబర్ మన్నె రాములు. గ్రామ పెద్దలు. మన్నే బుచ్చం. పవన్. దిగంబర్. తదితరులు పాల్గొన్నారు

# సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**బీ.సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు**



సంగారెడ్డి, ఏప్రిల్ 02 మనం న్యూస్ ప్రతినిధి. : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరై జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదురుగా గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి కలెక్టర్, బిసి కుల సంఘాల ప్రతినిధులు, అధికారులు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని గుర్తు చేశారు. అన్యాయాన్ని ఎదురించేం దుకు సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజుగౌడ్, కల్లుగీత కార్మికుల అధ్యక్షులు రమేష్, వీరేశం, ఆశన్న, వినయ్ గౌడ్ పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న 316 వ వర్ధంతి

నంగునూరు (మనం న్యూస్ )ఏప్రిల్ 2 :- సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గోల్కొండ నేలిన మహావీరుడు బహుజన వీరుడు పాపన్న వర్ధంతి సందర్భంగా నంగునూరు మండలం మహనీయునికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది పాపన్న యొక్క జీవిత చరిత్ర భారతదేశంలోనే ప్రపంచాన్ని సృష్టించబోతున్న మహనీయుని నివాళులు అతని యొక్క సాయుధ పోరాట సమితి జై గౌడ ఉద్యమ కమిటీ ప్రతి సంవత్సరం రవీంద్రభారతిలో ఆగస్టు పదిన అతని యొక్క జీవిత చరిత్ర జరుగుతుంది తెలంగాణ రాష్ట్ర మహనీయుడి యొక్క జీవిత చరిత్ర ఏప్రిల్ 2న జరిగే మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి 316 ఈరోజు సర్దార్ సర్వాయి పాపన్న బహుజన వీడు గౌడ కులాల అన్నిటికీ చరిత్ర సృష్టించబోతున్న ఢిల్లీలో అతిపెద్ద జరుగుతున్న సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర ఈ కార్యక్రమంలో పిఏసియస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ముష్కీర్ పరశురాములు గౌడ్, ఉప సర్పంచ్ ఖోరం మండల అధ్యక్షులు కోల శ్రీధర్ గౌడ్,కోల మహేందర్ గౌడ్, కోల సతీష్ గౌడ్, బుడుగు నరసింహ గౌడ్, బూరుగు శ్రీనివాస్ గౌడ్, కోల సతీష్ గౌడ్, చిన్న బూరుగు కృష్ణా గౌడ్, కోల శ్రీకాంత్ గౌడ్, కోల రాము గౌడ్ తదితరులున్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్రం సుభిక్షం త్వరలోనే..

**ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం అమలు**

**అధికారులు ఆ దిశగా దృష్టిపెట్టాలి**

**ప్రజలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**


**వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్**



వర్గల్ ఏప్రిల్ 2 మనం న్యూస్: ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు ఆ దిశగా కృషి చేయాలని వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్ స్పష్టం చేశారు. వర్గల్ మండల కేంద్రంలో సర్పంచ్ జయ భారతి అధ్యక్షతన జరిగిన గ్రామ సభకు ఆమె హాజరై మాట్లాడారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ భీమా పథకాన్ని అమలు చేయనుండగా, ఆ కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా, పార్టీలకు అతీతంగా వర్తింపజేస్తుండగా, పేదలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం పొందాలని సూచించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ 500కే వంట గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి, తెల్ల రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, సన్నదాన్యానికి రూ 500 బోనస్ తదితర వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. అయితే గ్రామ సభల్లో అర్హులైన పేదలను గుర్తించాలని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవాలని తద్వారా ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించనున్నట్లు చెప్పారు. మొదటగా వివిధ అంశాలపై అధికారులు తమ నివేదికలను సభకు సమర్పించగా, నెలకొన్న సమస్యలను ప్రజలు సభ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ప్రత్యేక అధికారి పవన్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సందీప్ కుమార్, మాజీ ఎంపీపీ మోహన్, మాజీ జెడ్పిటిసి ప్రభుగౌడ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతురాలు డాక్టర్ రాజా రాణి

**ఐవిఎఫ్ గ్రేటర్ యూత్ అధ్యక్షులు నవీన్ కుమార్**



గజ్వేల్ ఏప్రిల్ 2 మనం న్యూస్ : ప్రతిభావంతురాలు పేదలకు సహాయ సహకారాలు అందించే మనసున్న గ్రేటర్ ఐవిఎఫ్ యూత్ అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం బాచుపల్లి అధ్యక్షులు నవీన్ కుమార్ అన్నారు. గురువారం నాడు బాచుపల్లి మల్లంపేట బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ రోజా రాణి ఈ ఎన్ టి కేర్ సెంటర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా అన్నారు. డాక్టర్ రోజా రాణి ఈఎన్ టీ స్పెషలిస్ట్ గా గతంలో కూడా పేదవారికి చాలా సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. అనంతరం డాక్టర్ రోజా రాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి తన సహాయ సహకారాలు అందించడంతోపాటు ఈఎన్ టీ సమస్యతో ఎవరైనా బాధపడితే డాక్టర్ రోజా రాణి ఇఎన్టి సెంటర్లో తక్కువ ధరలకు చికిత్స అందిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి బాచుపల్లి మల్లంపేట ప్రాంతానికి చెందిన ఐవీఎఫ్ నాయకులు రవీందర్ ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్, విద్యాసాగర్ జాయింట్ సెక్రెటరీ, కిరణ్ జాన్ సెక్రటరీ పాటు తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలు ప్రక్రియ పురోగతిపై సమీక్ష

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి, ఏప్రిల్ 02 మనం న్యూస్ ప్రతినిధి : జిల్లాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలు ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ, డీసీహెచ్ఎస్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, జోగిపేట, పఠాన్ చెరువు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్లు, సదాశివపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆభా ఖాతాల నమోదు సంఖ్యను పెంచాలని, ప్రతి రోగికి తప్పనిసరిగా ఆభా ఐడీ నమోదు చేయాలని సూచించారు. అలాగే ప్రతి ఓపీ స్లిప్, డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌ను డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో అప్లోడ్ చేయాలని, ఫార్మసీ సేవలను కూడా డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. ఇంటర్నెట్ వేగాన్ని మెరుగుపరచి సేవల అందుబాటును పెంచాలని తెలిపారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుతో రోగుల ఆరోగ్య చరిత్ర, పరీక్షల వివరాలు, చికిత్స సమాచారం ఒకే వేదికపై అందుబాటులో ఉండి, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన మరియు సమర్థవంతమైన వైద్య సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. మురళీకృష్ణ, డీసీహెచ్ఎస్ డా. కవిత, డా. శశాంక్, ఇతర వైద్యాధికారులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సభ నిర్వహణ

మనం న్యూస్ రాయికోడ్ మండలం ఏప్రిల్ 2 : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీ లలో సర్పంచ్ ల ఆధ్వర్యంలో ప్రజా ప్రణాళిక ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమనికి కట్టుబడి ఉందని రైతు భరోసా, మహాలక్ష్మి పథకం,గృహజ్యోతి,కళ్యాణ లక్ష్మి,సన్న రకం వరికి బోనస్,ఇందిరమ్మ ఇల్లు,ఇందిరా మహిళా శక్తి వడ్డీలేనిరుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు తదితర సంక్షేమ పథకాలను సమర్దవంతంగా అమలు చేస్తుందని అలాగే మరిన్ని పథకాలు అమలు కు సన్నాహాలు చేస్తుందని తెలిపారు.

## కొల్లూరులో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' గ్రామసభ

### సర్పంచ్ చింతల్ గట్టు శివరాజ్ హాజరు

ఝరాసంగం, మార్చి 02, మనం న్యూస్ : ఝరాసంగం మండలంలోని కొల్లూరు గ్రామంలో 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రత్యేక అధికారిగా ఐకెపీ సీసీ మిట్టప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న వివిధ సంక్షేమ పథకాల గురించి, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన విధానాలపై గ్రామస్థులకు సమగ్రంగా వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా చూడటమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ గ్రామసభలో గ్రామపాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, అంగన్‌వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు, ఉపాధి హామీ సిబ్బంది, ఐకెపీ సభ్యులు, హెల్త్ శాఖ, విద్యుత్ శాఖ సిబ్బంది, పంచాయతీ కార్మికులు, గ్రామస్థాయి అధికారులు, రైతులు, యువకులు, మహిళలు సహా గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

### జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

### పొట్టిపల్లి సిద్దేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### నేడు అగ్నిగుండ ప్రవేశం, పల్లకి సేవ



ఝరాసంగం. మనం. న్యూస్, ఏప్రిల్ 02 : ఝరాసంగం మండలం పొట్టిపల్లి గ్రామ శివారులో ఉన్న అతి పురాతన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గౌరవ జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు గారు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ గార్లు తెలిపారు. ఈ ఆలయం ఎంతో ప్రాచీనమైందని, ఆలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. గురువారం పొట్టిపల్లి శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న జాతర ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే మాణిక్ రావు గారు, చైర్మన్ గారు, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం గారు, స్థానిక నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి,విజయ్ పటేల్ ,రాథోడ్ భీమ్ రావు నాయక్, పొట్టిపల్లి గ్రామ పెద్దలు సిద్దన్న పటేల్,సర్పంచ్ మొగుళ్ళన్న, మణికప్ప, భీమ్ రావు, బస్వరాజ్ షేరి, ఉప సర్పంచ్ జగన్నాథం, వార్డ్ మెంబర్ లు నర్సింలు, మొగులప్ప పాల్గొన్నారు..

# ఘనంగా గ్రామ సభలు ప్రారంభం

### ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు గ్రామ సభలు

### గ్రామసభలో తెలంగాణ గీతం

### సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటుమియా



మనం న్యూస్ వట్పల్లి ఏప్రిల్ 02:- గురువారం రేగోడ్ మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సభ కార్యక్రమాన్ని మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటుమియా అధ్యక్షతన రాష్ట్ర గీతం తో గ్రామ సభ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పై రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు. వివిధ శాఖల అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల లబ్ధిదారుల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పర్వీన్ చోటుమియా మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలకు మంత్రి దామోదర రాజనర్సింహా చొరవతో మన గ్రామీణాభి వృద్ధిని ప్రజల సహకారం తో అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, రైతు భీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ఎన్నో అమలుపై గ్రామసభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మల్లేశం, డాక్టర్ వికాస్, ఏఈఓ భూలక్ష్మి, ఉప సర్పంచ్ ధనలక్ష్మి మల్లికార్జున్, ఏఎంసి డైరెక్టర్లు శ్రీధర్ గుప్తా, ఫాజిల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు హేమలత, బుజ్జమ్మ, నాయకులు చిద్రే కృష్ణ, శివ కుమార్, చక్రపాణి, వెన్నెల రాజు, గొల్ల భాస్కర్, పుట్టి దుర్గయ్య, భర్గరెడ్డి, వివిధ శాఖ అధికారులు, వార్డు మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో గ్రామసభ పరిష్కారం

### సర్పంచ్ బానోతు సుభాష్

ఝరాసంగం. మనం న్యూస్, ఏప్రిల్ 02: ఝరాసంగం: మండలంలోని భోజన తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని గ్రామసభ రూపంలో సోమవారం గ్రామ సర్పంచ్ బానోత్ సుభాష్ అధ్యక్షతన గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి హాజరై ప్రజలకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.గ్రామ-సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలైన మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ గృహాలు, సన్నబియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, గృహ జ్యోతి వంటి పథకాల వివరాలను ప్రజలకు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో గ్రామసభకు ఉన్న ప్రాముఖ్యతను అధికారులు వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాథోడ్ సురేష్, వార్డ్ సభ్యులు, గ్రామ అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, ఐకెపీ, విద్యుత్ శాఖ, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల సహాయ కేంద్రం ప్రారంభం

### కళాశాలలో ప్రవేశాల కోసం ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆహ్వానం

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మొహమ్మద్ అస్లం ఫరూఖీ






జహీరాబాద్ ఏప్రిల్ 2 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026,2027 విద్యా సంవత్స రానికి గాను కొత్త అడ్మిషన్లకు సంబంధించిన సహాయ కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మొహమ్మద్ అస్లం ఫారూఖీ తెలిపారు. డిగ్రీ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాలు వెలువడి, తెలంగాణ దోస్త్ డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్ల నోటిఫికేషన్ జారీ చేసిన వెంటనే, 2026-27 విద్యా సంవత్సరానికి వివిధ డిగ్రీ కోర్సులలో ప్రవేశాలు ప్రారంభమవుతాయని, కళాశాలలో జరిగే అడ్మిషన్లకు సంబంధించిన అంశాల గురించి ఆయన ప్రత్యేకించి తెలియజేశారు. 1991లో స్థాపించబడి, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రిన్సిపాల్ జహీరాబాద్, ఒక ప్రతిష్టాత్మక సహ-విద్యా సంస్థ. ఇది 540 సీట్ల ప్రవేశ సామర్థ్యంతో, ప్రస్తుతం సుమారు 670 మంది విద్యార్థులతో, ఇంగ్లీష్, తెలుగు మరియు ఉర్దూ మాధ్యమాలలో బి.ఏ, బి.కామ్ (కంప్యూటర్ అప్లికేషన్స్) బి.ఎస్సీ కోర్సులను అందిస్తోందని వివరించారు. బోధన, అభ్యసనం మూల్యాంక నంలో నిరంతర నాణ్యతా పెంపును ప్రతిబింబిస్తూ, ఈ కళాశాల నాక్ ద్వారా మొదటి చక్రంలో (2015) "బి" గ్రేడ్‌తో రెండవ చక్రంలో (2021) మెరుగైన "బిం" గ్రేడ్ (సీజీపిఏ 2.65)తో గుర్తింపు పొందిందని తెలిపారు. గత ఐదేళ్లుగా, ఈ కళాశాల 70 శాతం కంటే ఎక్కువ ఉత్తీర్ణత శాతాన్ని కొనసాగించిందని ఆయన చెప్పారు. 2024లో ఇది 78 శాతం గా నమోదైందని ఆయన అన్నారు. అదే సమయంలో, ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థుల సంఖ్య స్థిరంగా పెరుగుతూ వచ్చిందని చెప్పారు. 2024లో 17, 2025లో 28 మందికి పీజీ బిఎడ్ ప్రవేశాలు లభించాయని పేర్కొన్నారు. గత రెండేళ్లలో, ఎనిమిది మంది విద్యార్థులు హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ మానూలో పీజీ సీట్లు సాధించారని, క్యాంపస్‌లో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 54 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందారని ఆయన చెప్పారు. ఇది ఉపాధి కల్పన, పురోగతిపై సంస్థ యొక్క దృష్టిని ప్రదర్శిస్తుందని చెప్పారు. ఆర్థికంగా వెనుకబడిన గ్రామీణ విద్యార్థులకు జీవితకాల అవకాశాలను అందించాలనే దార్శనికతతో మంచి మానవులను, దేశభక్తి గల పౌరులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో, ఈ కళాశాల విద్యాపరమైన కఠినత్వాన్ని సహ-పాఠ్య కార్యకలాపాలతో మేళవిస్తుంది. మరియు విస్తరణ కార్యకలాపాలు. చురుకైన ఎన్ఎస్ఎస్ విభాగాలు (మూడు విభాగాలు), జిజ్ఞాస రాష్ట్ర స్థాయి ప్రాజెక్టులు, క్షేత్ర పర్యటనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ, అంతర్జాతీయ దినోత్సవాల నిర్వహణ, ఉద్యోగ నియామకాలు వంటివి క్యాంపస్‌ను ఉత్సాహభరితంగా, విద్యార్థి-కేంద్రీకృతంగా మార్చాయని గుర్తు చేశారు. దీని ఫలితంగా 2024-25తో పోలిస్తే 2025-26లో ప్రవేశాలు 32% పెరిగాయని తెలిపారు. పరిశోధన ఆవిష్కరణలలో కూడా ఈ కళాశాల తనదైన ముద్ర వేసిందని ఆయన చెప్పారు.:ఒక ఐసిఎస్ఎస్ఆర్ మేజర్ రీసెర్చ్ ప్రాజెక్ట్ (9.4 లక్షలు) మంజూరైంది, ఇటీవలి సంవత్సరాలలో అధ్యాపకులు ఐదు జాతీయ స్థాయి పరిశోధనా పత్రాలను ప్రచురించారు, ఒక జిజ్ఞాస ప్రాజెక్టు రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేయబడిందని ఆయన పేర్కొన్నారు.

ఈ విజయాలు అత్యంత అర్హత కలిగిన అధ్యాపక బృందం యొక్క నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి, ఇందులో ఏడుగురు డాక్టరేట్లు, నలుగురు పిహెచ్.డి. స్కాలర్లు, ఒక పిహెచ్.డి. పరిశోధన పర్యవేక్షకుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం వంటి రాష్ట్ర స్థాయి గుర్తింపులు పొందినట్లు వెల్లడించారు. 4.2 ఎకరాల విస్తీర్ణంలో తన సొంత క్యాంపస్‌లో విస్తరించి ఉన్న ఈ కళాశాలలో 22 గదులు, 4 ప్రయోగశాలలు, తెలంగాణ నైపుణ్య విజ్ఞాన కేంద్రం (టీఎస్ కేసీ), ఆంగ్ల భాషా ప్రయోగశాల, వాణిజ్య ప్రయోగశాల, వర్చువల్ తరగతి గది, 4 ఇ-తరగతి గదులు, సుసజ్జిత కంప్యూటర్ ల్యాబ్‌లు (65 కంప్యూటర్లు), సుమారు 12,000 పుస్తకాలతో కూడిన గ్రంథాలయం, రీడింగ్ రూమ్, ఆడిటోరియం, వ్యాయామశాల, ఆటల గది, వాహనాల పార్కింగ్ షెడ్ ఉన్నాయని తెలిపారు. మహిళా సాధికారత సెల్, కెరీర్ గైడెన్స్ సెల్, గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సెల్, జిల్లా వనరుల కేంద్రం, ఐక్యూఏసీ ఆరోగ్య సంరక్షణ కేంద్రం వంటి సహాయక నిర్మాణాలు విద్యార్థులకు విద్యాపరమైన మద్దతు, భద్రత, శ్రేయస్సును అందిస్తాయని పేర్కొన్నారు. పర్యావరణ స్పృహ, పరిశు భ్రమైన, విద్యార్థి-స్నేహపూర్వక క్యాంపస్ పద్ధతుల పట్ల తన నిబద్ధతను ప్రతిబింబిస్తూ, ఈ కళాశాల 2022లో గ్రీన్ ఆడిట్‌లో "ఏ" గ్రేడ్‌ను పొందిందని, వై-ఫై సౌకర్యాలు, ఐసిటి-ఆధారిత తరగతి గదులు, డాక్టరు బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్, పటిష్టమైన మార్గదర్శక, కౌన్సెలింగ్ యంత్రాంగాలతో, ఈ సంస్థ ఒక ఆధునిక, సమ్మిళిత, అభ్యాసకుల-కేంద్రీకృత వాతావరణాన్ని అందిస్తుందని ఆయన అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఓరియంటల్ ఉర్దూలో గుర్తింపు పొందిన పిహెచ్.డి. పరిశోధన పర్యవేక్షకుడైన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ అస్లాం ఫరూఖీ నాయకత్వంలో, ఎనిమిది మంది పిహెచ్.డి. పరిశోధకులకు వారి డిగ్రీలు ప్రదానం చేయబడ్డాయి. ఆయన ఉర్దూ పుస్తకం "అదబ్ వో అదీబ్" అమెరికాలోని వాషింగ్టన్ డిసిలో ఉన్న లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్‌లో చేర్చబడిందని, ఆయన 2024--25 సంవత్సరంలో ఉర్దూ రెండవ భాష యూజీ సిలబస్ కమిటీ (తెలంగాణ ఉన్నత విద్యా మండలి) సభ్యునిగా, బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, డాక్టరు బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో సిలబస్ కమిటీ సభ్యునిగా పాఠ్యప్రణాళిక అభివృద్ధికి తోడ్పడ్డారు. జహీరాబాద్‌ను నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ (నిమ్జ్ )గా అభివృద్ధి చేయడం వంటి వర్ధమాన అవకాశాలతో కళాశాల చురుకుగా మమేకమవడం, దాని గ్రాడ్యుయేట్లను భవిష్యత్తు పారిశ్రామిక, సేవా రంగ ఉద్యోగాలకు, ముఖ్యంగా సైన్స్ , కామర్స్ విభాగాలలో, ప్రయోజనకరంగా నిలబెడు తుందని ఆయన చెప్పారు. 2026-27 విద్యా సంవత్సరానికి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జహీరాబాద్ తమ ఆర్ట్స్, కామర్స్ (కంప్యూటర్ అప్లికేషన్స్), సైన్స్ (లైఫ్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్) విభాగాలలోని అన్ని అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ల కోసం ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ మాధ్యమాలలో దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ప్రవేశాలను (2024-25లో 53% నుండి 2025-26లో 78%కి) మెరుగుపరచడంలో , 70% కంటే ఎక్కువ ఫలితాలను సాధించడంలో నిరూపితమైన రికార్డుతో, నాణ్యమైన, సరసమైన ఉన్నత విద్యను కోరుకునే గ్రామీణ మరియు పట్టణ విద్యార్థులకు ఈ కళాశాల ప్రాధాన్య గమ్యస్థానంగా ఎదుగుతోంది. విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు మార్గనిర్దేశం చేయడానికి క్యాంపస్‌లో ఒక అడ్మిషన్స్ హెల్ప్ డెస్క్ 24×7 పనిచేస్తోంది.

# బెజగామ గ్రామంలో వైభవంగా 'గ్రామ సభ'

### సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరడమే లక్ష్యం

### బెజగామ గ్రామ సర్పంచ్ నక్కీర్త గోపాల్

గజ్వేల్ ఏప్రిల్ 2 మనం న్యూస్ : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజగామ గ్రామ పంచాయతీ ఆవరణలో అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నక్కీర్త గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రజల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు ఇంకా అందని వారు, కొత్తగా అర్హత కలిగిన వారి నుంచి వినతులు, దరఖాస్తులను స్వీకరించారు. గ్రామ పరిధిలోని మౌలిక సదుపాయాలు, ఇతర స్థానిక సమస్యలపై ప్రజల నుండి అప్లికేషన్లు తీసుకోవడం జరిగింది. సంక్షేమ పథకాలకు ఉండాల్సిన అర్హతలు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను అధికారుల ద్వారా ప్రజలకు వివరించారు. ప్రభుత్వ ఫలాలు నేరుగా ప్రజల వద్దకు చేర్చాలనే సంకల్పంతోనే ఈ 99 రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నామని, గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# జాలిగామ గ్రామంలో పంచాయతీ కార్మికులకు నిత్యావసరాల పంపిణీ

గజ్వేల్ ఏప్రిల్ 2 మనం న్యూస్ : గజ్వేల్ మండలం జాలిగామ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచి తాళ్ల సునిత ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సభ కార్యక్రమం గురువారం రోజు నిర్వహించారు. గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, రాబోయే కాలంలో చేపట్టాల్సిన పనులపై ఈ సందర్భంగా చర్చించారు. గ్రామ సభ ముగిసిన అనంతరం, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో నిరంతరం శ్రమిస్తున్న గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుల సేవలను సర్పంచి కొనియాడారు. వారి ఆరోగ్య భద్రతలో భాగంగా, కార్మికులకు వ్యక్తిగత శుభ్రత కోసం సబ్బులు, సర్ఫ్ (డిటర్జెంట్) తదితర సామాగ్రిని వారు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి తాళ్ల సునిత ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం పారిశుధ్య కార్మికుల చేతుల్లోనే ఉంది. ఎండనక, వాననక కష్టపడుతున్న కార్మికులకు అండగా ఉండటం మన బాధ్యత అని, ప్రతి ఒక్కరూ గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచుకోవడంలో సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గుర్తు తెలియని వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

**గుర్తు తెలియని వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి**

**ఎల్గోయి గ్రామంలో దొంగతనం బంగారు, వెండి ఆభరణాలు అపహరణ**

**ఎస్ఐ క్రాంతి కుమార్ పాటిల్**



ఝరాసంగం, మనం న్యూస్, ఏప్రిల్ 02 : ఝరాసంగం మండలం ఎల్గోయి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డ సంఘటన చోటుచేసుకుంది. నిన్న రాత్రి ఆలస్యంగా కొత్తూరు సంగన్న ఇంటి ప్రధాన తలుపు తాళం, గేటు తాళం కట్ చేసి ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు నాలుగు తులాల బంగారు ఆభరణాలు, 20 తులాల వెండి పట్టీలు అపహరించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. ఝరాసంగం మండల పోలీసుల సూచన మేరకు.మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తమ ఇళ్లలో ఉన్న విలువైన బంగారం, వెండి ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలి. దూరప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఆభరణాలు భద్రమైన ప్రదేశాలలో ఉంచేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తూ కనిపిస్తే, వారిని ఆపి వారి వివరాలు తీసుకుని, అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే ఝరాసంగం పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, గ్రామ పెద్దలు తమ గ్రామాల్లోని అన్ని వీధులు, గ్రామ పాయింట్లను కవర్ చేసే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఝరాసంగం ఎస్ఐ క్రాంతి కుమార్ పాటిల్ సూచించారు.

# హనుమాన్ శోభాయాత్ర

మొదటి పేజీ తరువాయి

రావు, డిసిఎంఎస్ ఉమ్మడి జిల్లా ఛైర్మన్ మల్కాపురం శివకుమార్ సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ ఉమ్మడి జిల్లా ఛైర్మన్ మల్కాపురం శివకుమార్ లు మాట్లాడుతూ శ్రీ హనుమంతుడు భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీకని ఉద్ఘాటించారు. హనుమాన్ జయంతి అంటే మనసుకు, శరీరానికి శక్తి, ధైర్యం, నిబద్ధతను ఇచ్చే పర్వదినమని,ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే గుణానికి ఆంజనేయుడే నిదర్శనమని వారు పునరు ద్ఘాటించారు. హనుమాన్ జయంతిని అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. అసాధ్యమైన కార్యాలను సుసాధ్యం చేసే కార్యసాధకుడు, భయాలను పోగొట్టి ధైర్యాన్ని నింపే అభయాంజ నేయుడు, ఆ వాయుపుత్రుని ఆశీస్సులతో ప్రజలందరికీ విజయం, సంపూర్ణ ఆరోగ్యం కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజీ వైస్ ఛైర్మన్ అశోక్ శేరి, కౌన్సిలర్ మహిపాల్, నాయకులు విశ్వేశ్వర్, చిన్న రెడ్డి, జగదీష్,రాథోడ్ భీమ్ రావు నాయక్,వెంకట్ సాగర్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

**శేఖాపూర్ సర్పంచ్ చశ్మోద్దీన్, జిపి కార్యదర్శి భాగ్యలక్ష్మి**



జహీరాబాద్ ఏప్రిల్ 2 మనం న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరికి కుల, మతాలకతీతంగా సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యత ఇస్తున్నామని, కార్యక్రమాల అమలులో ఎలాంటి వివక్ష లేకుండా ముందుకు వెళ్తున్నామని శేఖాపూర్ గ్రామ సర్పంచి మొహ మ్మద్ చశ్మోద్దీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి లు అన్నారు. ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకాలను చర్చించి, అర్హులైన వారికి లబ్దిదారులకు ఎంపిక చేసి, అందిస్తున్నట్లు వారు చెప్పారు. గురువారంనాడు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జహీరాబాద్ మండలంలోని శేఖాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచి ఎండి చశ్మోద్దీన్ అధ్యక్షతన గ్రామ సభలో పలు అభివృద్ధి అంశాలు, గ్రామ సమస్యలపై చర్చించారు. గ్రామ సభ పంచయతి కార్యదర్శి భాగ్యలక్ష్మి పర్యవేక్షణలో కొనసాగింది. ఈ సందర్భంగా సభ ముందు కార్యదర్శి గ్రామంలో జరుగుతున్న పనుల విషయాలను సభ ముందు ఉంచుతూ గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇళ్లను అర్హులైన వారికి గ్రామంలోని ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక చెయడం జరుగుతోందని చెప్పారు. ప్రతి సంక్షేమ పథకాన్ని గ్రామ బాధ్యులకు వివరిస్తూ లబ్దిదారులను ఎంపిక చెయ్యడం జరుగుతోందని అన్నారు. సభలో 4 వ వార్డు మెంబరు మరియం సైఫ్ అలీ మాట్లాడుతూ దర్గా ముందు నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్ళేదారి పూర్తిగా దెబ్బతిన్నందున దానిని నూతన రోడ్డు మంజూరు చేసి, కొత్త రోడ్డు వేయాలని కోరారు. గ్రామంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమ వుతున్నా రెవిన్యూ అధికారులకు చీమ కొట్టినట్టు కూడా లేదని చెప్పారు.రెవిన్యూ యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని మండల తహశీల్దారుకు ఫిర్యాదు చేసి, మూడు వారాలు దాటినా ఇప్పటివరకు స్పందించలేదని సభ ముందు వాపోయారు.ఈ కార్యక్ర మంలో గ్రామ ఉప సర్పంచి న్యామతబాద్ పద్మమ్మ గ్రామ సభ ఇంచార్జీ, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు సంగయ్య, బిచ్చయ్య, వార్డు సభ్యులు మొహమ్మద్ జహీరుద్దీన్, మొహమ్మద్ జాహేద్ అలీ, మరియం సైఫ్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, షాకిర్ అలీ బిలాల్ పూర్, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ రెవిన్యూ అధికారి, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ సుజాత, ఐకెపి సిఏలు అబ్దుల్ మాజీద్, బుషీరా బేగం, ఉపాధి హామీ పథకం ఫీల్డు అసిస్టెంట్ మ్యాథ్యూ రూబెన్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక

# కేవలం అధికార పక్షానికేనా?

**బీజేపీ పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్**

జహీరాబాద్ ఏప్రిల్ 2 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణంలోని ఒకటో వార్డు నుంచి 37వ వార్డు వరకు గురువారంనాడు నిర్వ హించిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కేవలం అధికార పక్షం వారి కోసమేనా? అని జహీరాబాద్ పట్టణ బిజెపి అధ్యక్షుడు పూల సంతోష్ ముక్కు సూటిగా ప్రశ్నించారు. కేవలం ఒకేరోజు ప్రారంభించిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జహీరాబాద్ పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో కేవలం అధికార పార్టీ నాయకులు మాత్రమే ఉన్నారని ఆయన చెప్పారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన ఇతర పార్టీ కౌన్సిలర్లను పట్టించుకోక పోవడం గర్హనీయమని ఆయన తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. అంతే కాకుండా వార్డుల్లో ఈ కార్యక్రమం మందిరంలో పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. స్థానిక గడి వెంకటేశ్వర మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంపై వార్డు ఇంచార్జీ ఆఫీసరుకు తమ అభ్యంతరం వ్యక్తం చేసి, నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ మేరకు తాము తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ, వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. గతంలో తీసుకున్న దరఖాస్తుల విషయంపై చర్యలు తీసుకోకుండా మళ్ళీ దరఖాస్తు తీసుకోవడం ప్రజలను వారు చేస్తున్న దోపిడీ నుంచి దృష్టి మరల్చడం తప్పితే ప్రజాపాలన కార్యక్రమంతో ప్రజలకు ఒరిగేదేమి లేదని విమర్శించారు. కావున ఇకముందు ఇలాంటి కార్యక్రమాలు మందిరాలలో పేడితే అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర సహ కార్యదర్శి సుధీర్ బండారి, 13వ వార్డు ఇంచార్జీ సురేష్ పూరి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా హనుమాన్ జయంతోత్సవం

జహీరాబాద్ ఏప్రిల్ 2 మనం న్యూస్: హనుమాన్ జయంతోత్సవాన్ని పురస్కరించుకుని గురువారంనాడు జహీరాబాద్ పట్టణంలోని పలు ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గురువారం ఉదయం నుండే ఆలయాలలో సందడి నెలకొంది. పట్టణం లోని పంచముఖి హనుమాన్ మందిరంలో ధ్వజ స్తంభ ప్రతిష్టపన, అభిషేకం, హోమం కార్యక్రమాలు నిర్వహించగా, హౌసింగ్ బోర్డు, బ్యాంకు కాలనీ, శాంతి నగర్, పిఎన్ఆర్ నగర్ (హమాలీ) కాలనీ, గడి మొహల్లా, మాణిక్ ప్రభు వీధి లోని హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అన్నదానం జరిపారు. ఇదే క్రమంలో మార్వాడి హనుమాన్ మందిరంలో ఉదయం హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో కీర్తనలు, మహేశ్వరి సమాజ్ మహిళలు, ఏకాదశి భజన మండలి ఆధ్వర్యంలో రస రమ్యకర భజనలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు లస్సీ ప్రసాదాన్ని అందజేశారు.







# పటాన్ చెరులో ఘనంగా హనుమాన్ జయంతి

### పలు కాలనీల్లో అన్నదానాలు

## ప్రత్యేక పూజలు.. విజయోత్సవ ర్యాలీలు

పటాన్‌చేరు, మనం న్యూస్, మార్చి 2 : వీర హనుమాన్ జయంతి వేడుకలు పటాన్ చెరు లో ఘనంగా జరిగాయి. పలు కాలనీల్లో అన్నదానాలు నిర్వహించారు. హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పటాన్ చెరు తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నర్ర బస్తీలోని హనుమాన్ ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నాయికోటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పూజలు , అన్నదానం నిర్వహించారు. యువ నాయకుడు భార్గవ్, యంజాల కుటుంబ సభ్యులు స్థానిక రామాలయం సమీపంలో అన్నదానం నిర్వహించి హనుమాన్ విజయోత్సవ దివస్ ను ఘనంగా జరుపుకున్నారు. జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ లో ఉన్న హనుమాన్ మందిరంలో కార్మిక సంఘం నాయకుడు నర్రా బిక్షపతి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రత్యేక పూజల అనంతరం నర్రా బిక్షపతి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మధుసూదన్ రెడ్డి , మనం దినపత్రిక ఎడిటర్ ఉప్పరి రమేష్ కుమార్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, సీపీఐ సీనియర్ నాయకుడు ప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసి జైపాల్ , మాజీ సర్పంచ్ దేవేందర్ రాజు , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్, సంజీవరెడ్డి ,యాదగిరి, వెంకటేష్ , మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు నాయికోటి భోజయ్య, నాయకులు యంజాల యాదయ్య ,బాయికాడి పెంటయ్య , బుచ్చయ్య ,జీతయ్య, కాసాల శంకర్ , విఠల్, నర్సింగ్ రావు, యాదయ్య , మల్లేష్ ,అశోక్ రాజేష్, జగదీష్ చందు, పవన్ గ్రామ పెద్దలు కాలనీవాసులు అనంతయ్య ,వీరేశం, మల్లేష్, రాజు, రాము ,విక్రం తదితరులు పాల్గొన్నారు.









# ప్రజల ముంగిటకే ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక

### మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ బాబు

కోదాడ, ఏప్రిల్ 02(మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 31, 20, 33, 18 వార్డులలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అన్ని వార్డులలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, ఫిర్యాదులను మున్సిపల్ కౌన్సిలర్లు సంబంధిత శాఖల అధికారులు స్వీకరిస్టారన్నారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని వార్డులలో ప్రజాపాలన కార్యక్రమం చేపట్టామన్నారు. స్థానిక సమస్యలపై ప్రజలతో నేరుగా మమేకమవుతూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు అధికారులు ప్రజాప్రతినిధులు తెలిపారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, కమిషనర్, సీఐ, వార్డ్ కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, వార్డ్ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.




# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

### వైస్ ప్రెసిడెంట్ పజ్జూరి స్వామి గౌడ్

నల్గొండ –ఏప్రిల్ 2( మనం న్యూస్) : న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి బార్ అసోసియేషన్ కమిటీ సభ్యుల సమన్వయంతో కృషి చేస్తానని అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ 1 పజ్జూరి స్వామి గౌడ్ అన్నారు. ఇటీవల బార్ ఎన్నికల్లో గెలుపొందిన కమిటీ సభ్యులు గురువారం జిల్లా కేంద్రంలోని కోర్టు లో ఉన్న బార్ అసోసియేషన్ హాల్ లో ప్రమాణ స్వీకర మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడు తూ జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ 1 కు నా పై నామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పోటీ చేయడం జరిగిందని ఈ పదవిని పలువురు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఓరా ఓరిగా ఎన్నికలు జరిగాయని తెలిపారు. జరిగిన ఎన్నికల్లో అతనిపై 22 ఓట్ల మెజార్టీతో గెలవడం జరిగిందన్నారు. గెలుపుకు కృషి చేసిన న్యాయవాదులకు పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నమ్మకంతో గెలిపించిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 2, మనం న్యూస్: సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బుధవారం మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు పందుల యాదగిరి హాజరై మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం సర్దాయి సర్వాయి పాపన్న చేసిన కృషి ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు వీరమల్ల యాదయ్య గౌడ్, కంఠమహేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులు పాలకుర్ల యాదయ్య గౌడ్, పెద్దగోని విష్ణు, పాలకుర్ల స్వామి, నీళ్ల యాదయ్య, నాతి సత్తయ్య, పాలకుర్ల జంగయ్య, పట్నం బాలకృష్ణ, బొంగు ముఖేష్, బద్దం జంగయ్య, బాలగోని బాలరాజు, మోగుదాల ప్రదీప్, బద్దం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ట్రెయినీ కమిషనర్ స్వప్నకు వినతి

చౌటుప్పల్, ఏప్రిల్ 2(మనం న్యూస్) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ ఎమ్‌డి.హన్నుబాయి అధ్యక్షతన ఆ వార్డులో వార్డు సభ నిర్వహించారు. వార్డులోని సమస్యలు, వాటి పరిష్కారం గురించి వార్డు ప్రజల సమక్షంలో చర్చించారు. అర్హులైన వారికి పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్ కనెక్షన్ సబ్సిడీ, గృహజ్యోతి ఇప్పించేందుకు, దోమలు, పందులు, కోతులు, కుక్కల వల్ల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, స్మశానవాటికకు ప్రహరీ నిర్మాణం, నాగులకుంట అభివృద్ధి చేయాలని తీర్మాణం చేశారు. వార్డులో ఉన్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి వరకు కొనసాగుతుందని, రానున్న విద్యాసంవత్సరానికి 9,10 తరగతులకు అనుమతులు ఇవ్వాలని కోరారు. అనంతరం మున్సిపల్ ట్రెయినీ కమిషనర్ ఎస్.స్వప్న, వార్డు ఆఫీసర్ దంతాల పవన్‌కు కౌన్సిలర్ హన్నుబాయితోపాటు వార్డు ప్రజలు వినతిపత్రం అందజేశారు.